

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 12, జూలై 2025 పేజీలు - 8


# గంజాయి పై ప్రత్యేక దృష్టి

## - కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి జిల్లా బ్యూరో**

యువత, విద్యార్థులు, ప్రజలు గంజాయి బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మినీ మీటింగ్ హాల్‌లో జిల్లాలో గంజాయి నియంత్రణపై నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంక్ష్ యాదవ్, అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయిపై ఉక్కుపాదం మోపాలని పోలీస్, ఎక్సైజ్, డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్, వైద్య, విద్యా, అటవీ, ఆర్టీసీ, సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలని అన్నారు. జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. గంజాయి మీద దృష్టి పెట్టి, యువతను, విద్యార్థులను గంజాయి, ఇతర మత్తు పదార్థాల నుండి కాపాడాలన్నారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. యువతకు వాటి వల్ల కలిగే నష్టాలపై వివరించాలని, ఎక్కువగా పాఠశాలలు, కళాశాలలు ఉన్న చోట నష్టాలపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని అన్నారు. గంజాయి చాలా ప్రమాదకరమైనదని భవిష్యత్తును అంధకారంలోకి తీసుకువెళ్తుందనే విషయాలను యువతకు తెలియజేయాలన్నారు. జిల్లాకు సరిహద్దు రాష్ట్రాల నుండి గంజాయి పదార్థాలు రాకుండా అన్ని చెక్ పోస్ట్ లలో గట్టి నిఘా పెంచి పటిష్ఠ చర్యలు చేపట్టాలని, జిల్లాలో గంజాయి పంట సాగును గుర్తించాలన్నారు. రవాణా, అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టి మూలాలతో సహా గంజాయి రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్సైజ్ అధికారులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు

మిగతా 2లో

### తుంగతుర్తి అభివృద్ధికి కట్టుబడి ఉన్న

# చారిత్రాత్మకంగా రేషన్ కార్డుల పంపిణీ

### ఈ నెల 14న జరిగే సీఎం సభను విజయవంతం చేయాలి

### రాష్ట్రంలో తుంగతుర్తి నియోజకవర్గానికి గొప్ప చరిత్ర ఉంది

### భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామెల్ కృషికి దోహదపడతానని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుమలగిరి నందు ఈ నెల 14న సిఎం చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభోత్సవం చేసే సభపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌లతో కలిసి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గత 100 సంవత్సరాలలో భారతదేశంలోని ఏ రాష్ట్రం చేయని బిసి కులగణన 1.04 లక్షల ఎన్యూమరేటర్ల ద్వారా సేకరించి విజయవంతం చేశామని ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేసి బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం అమలు కొరకు చట్టం తెచ్చామని జూలై 10న నిర్వహించిన క్యాబినేట్ సమావేశంలో బిసిలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అలాగే ప్రజల కోరిక మేరకు ఎస్సీ వర్గీకరణ చేశామని బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణ అనే రెండు క్యాబినేట్ సబ్ కమీటీలకు చైర్మెన్‌గా నేనే వ్యవహరించానని తెలిపారు. ఈ నెల 14న 5 లక్షల కార్డులు నూతనంగా ఇవ్వబోతున్నామని అదనంగా కుటుంబ సభ్యులను రేషన్ కార్డులలో చేర్చుతున్నామని 13000 కోట్ల రూపాయల ద్వారా 3.10 కోట్ల మందికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా ఇచ్చి 95 లక్షల కుటుంబాలకు చెందిన పేదవారికి కడుపు నిండా అన్నం పెట్టి ఆకలి తీర్చడం అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వడం అనేవి నాకు చాలా సంతోషం సంతృప్తిని ఇచ్చాయని ఇలాంటి పేదవారికి ఆహార భద్రత కల్పించే సంక్షేమ పథకాలు స్వతంత్ర భారతదేశంలోనే లేవని తెలిపారు. గత పాలకులు ఉప ఎన్నికలు ఉన్నప్పుడే రేషన్ కార్డులు ఇచ్చారని కానీ మేము అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. సన్న బియ్యం ద్వారా పేదల ఆకలి తీర్చేందుకు రైతులకు 500 బోనస్ ఇచ్చి మిల్లర్ల ద్వారా మర ఆడించి సన్న బియ్యం సేకరిస్తున్నామని గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం దుర్వినియోగం అయ్యాయని తెలిపారు. ఖరీఫ్. రబీ సీజన్‌లలో 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించి భారతదేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని యాసంగి సీజన్‌లో చివరి గింజ వరకు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని అన్నారు.

మిగతా 2లో

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

### - పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి ఆర్డినెన్స్ తేనున్న ప్రభుత్వం

### - కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు కట్టుబడి హామీ అమలు మండలం,

### జిల్లా, రాష్ట్రం యూనిట్లుగా బీసీలకు రిజర్వేషన్లు - ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్








చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని తీదేడు గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. పాఠశాల ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. తీదేడు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన గ్రీన్ కో కంపెనీ వాళ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగింది. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు వారి కుటుంబానికి ఆదుకుంటాం అని తెలిపారు. అనంతర చింతపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కున్న అజయ్ విద్యుత్ షాక్‌తో మరణించిన విషయం తెలుసుకొని నేడు దేవరకొండ ఏరియా ఆసుపత్రికి చేరుకొని అజయ్ భౌతిక కాయానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో సుజాత, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, ఎన్‌ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడికి సన్మానం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని మాల్ వెంకటేశ్వరనగర్‌కు చెందిన ప్రముఖ విశ్రాంత ఉపాధ్యాయుడు వంగూరి శ్యామ్ సుందర్‌ని గురు పౌర్ణమి సందర్భంగా రాజకీయ నాయకులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలోనే గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి ఆయన చేసిన కృషి అమోఘం అన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులను విద్యా కుసుమాలుగా తీర్చిదిద్ది జీవితాల్లో వెలుగు నించేందుకు ఆయన సేవలు అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎండి. మజార్ అలీ బేగ్ (పాషా), టిడిపి సీనియర్ నాయకుడు ఉప్పల రమేష్, గ్రామ పెద్దలు మరియాదాస్, రామకృష్ణ, వైద్యుల ప్రవీణ్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసాగర్ మృతి పట్ల సంతాపం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : అరుణాచలం గిరి ప్రధక్షణకు వెళ్లి దొంగల చేత అత్యంత కిరతకంగా హత్యకాబడిన స్థానిక ఇందిరానగర్ కాలనీకి చెందిన ఎస్‌పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ చిప్పలపల్లి రవీందర్ కుమారుడు చిప్పలపల్లి విద్యాసాగర్(31) భౌతికకాయం పై శుక్రవారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్, జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సంతాపం తెలిపిన వారిలో గడ్డం నర్సింహా, జిట్ట సాయి కుమార్, దాసరి నవీన్ కుమార్, కొంగరి మల్లేష్, కూరెళ్ల యాకస్వామి, రవి, కందుకూరి రామచంద్రు, నకిరేకంటి శ్రీను, కందుకూరి యాదగిరి, జోగు దశరథ, జిట్ట రాములు, దాసరి కనుకయ్య, కందుకూరి యాదగిరి, కొమ్ము సైదులు, రుద్రపెల్లి నర్సింహా, పల్లె నవీన్, జిట్ట బిక్షం, వంగాల యాదగిరి, సిరిపురం నర్సింహా, బుషిపాక మల్లయ్య తదితరులు ఉన్నారు.

## ఫుట్ పాత్ నిర్మాణ పనుల పరిశీలన

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపాలిటీలోని పాత బస్టాండ్ వద్ద ఫుట్ పాత్ సీసీ నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కె.సతీష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫుట్ పాత్ పనులను నాణ్యతతో త్వరతగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. దోమల నివారణ కోసం ప్రతి వార్డులో పిచికారి చేయించడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



### కోదాడ నియోజకవర్గంలో పశువైద్యశాఖ

## మెరుగైన సేవల కై అధికారులతో సమీక్ష

**- పాల్గొన్న జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావు**

**- నియోజకవర్గంలోని నూతన భవనాలకు, మౌలిక వసతులకు 6 కోట్లతో ఎమ్మెల్యే కి ప్రతిపాదనలు**

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాను సారం అభివృద్ధి ప్రాధాన్యతా శాఖల్లో ఒకటిగా చేర్చబడిన కోదాడ నియోజకవర్గ పశువైద్య శాఖాభివృద్ధి కోసం కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో నియోజకవర్గ పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారులతో జిల్లా పశువైద్య పశు సంవర్ధక అధికారి డా.దాచేపల్లి శ్రీనివాసరావు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించి నియోజకవర్గంలో కావలసిన నూతన పశు వైద్య భవనాలకు మౌలిక వసతులకు 6 కోట్లు అవసరమవుతాయని అభివృద్ధి ప్రణాళిక తయారు చేశామని, నివేదికను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి అందించనున్నట్లు తెలిపారు. దశాబ్దకాలం క్రితం ఆపివేసిన గొర్రెల పెంపకం దారులకు ఉచిత నత్తలనివారణ మందుల కార్యక్రమం రాష్ట్రంలో ఎక్కడా లేకున్నా కోదాడ నియోజకవర్గంలో తొలిగా పునఃప్రారంభం కొరకు నియోజకవర్గం పరిధిలో అన్ని గ్రామాల్లో ఉన్న గొర్రెలు, మేకల పెంపకం దారుల జీవాలకు ఉచిత నత్తలనివారణ మందుల పంపిణీ ఎమ్మెల్యే సహకారంతో త్వరలో చేపట్టాలని నిర్ణయించామని, అందుకు కావాల్సిన ప్రచారం ఏర్పాట్లు చేసుకోవాలని పశు వైద్య సహాయ శస్త్రచికిత్స అధికారులకు సూచించినట్టు తెలిపారు. పశువైద్య శాలల్లో మెరుగైన వైద్యసౌకర్యాలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటులో భాగంగా, కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల నూతన భవనం నిర్మాణానికి, ఒక కోటి ఇరవై అయిదు లక్షలు, నియోజకవర్గంలోని 11 ప్రాథమిక పశువైద్య కేంద్రాలు, 19 పశు ఆరోగ్య ఉపకేంద్రాలలో అవసరం ఉన్న చోట 55 లక్షలు 45 లక్షలతో నూతన భవనాలు, అదనపు గదులు, శౌచాలయాలు, ప్రహరీ గోడల నిర్మాణం, ట్రెవిస్, ట్రావిస్ షెడ్స్, రైతుల సౌకర్యంకోసం వసతుల ఏర్పాటు తదితర నిర్మాణాలకు ప్రతీ మండలం నుండి అవసరాలు సేకరించి మొత్తం 6.0 కోట్ల



రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు ప్రణాళికలు తయారు చేశామని వాటిని ఎమ్మెల్యేకి నివేదిక అందించినట్లు తెలిపారు. అదేవిధంగా పశువైద్యశాలల్లో మందుల కొరతను నివారించి పశుపోషకులకు నిరంతరం ఆటంకంలేని వైద్యసేవల కోసం అవసరమైన అన్ని మందులను సంవత్సరం అంతా పంపిణీ చేయడానికి ఆమోదం తెలిపిన జాబితాను ఎమ్మెల్యేకి అందించడానికి సిద్ధం చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ఉన్న పెరటికోళ్లు ఆరోగ్యంగా ఉన్నప్పుడే వాణిజ్య కోళ్ల ఫారాలు సైతం రోగాలకు దూరంగా ఉంటాయని, అందుకోసం కొక్కెరరోగం కోళ్ల మశూచి టీకాలు సైతం ఉచితంగా అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. వర్షాకాలంలో ముఖ్యంగా గొర్రెలకు గాలికుంటు టీకా, గురకరోగం టీకా మూతి వాపురోగం నివారణ టీకా తప్పని సరిగా వేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. సమీక్షా సమావేశములో స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ డా పి.పెంటయ్య, నియోజక వర్గంలోని 11 ప్రాథమిక పశువైద్య కేంద్రాల పశువైద్య శస్త్రచికిత్సకులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మకంగా రేషన్ కార్డుల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

ధాన్యం సేకరణ, సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డులు జారీ లాంటివి ప్రజలకు ఇచ్చి గ్రామీణ రైతులు బాగుండాలని తెలంగాణ సస్యశ్యామలం అయ్యేలా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈనెల 14న వీరులు పుట్టిన పోరాటాల గడ్డ తుంగతుర్తి గడ్డ నుండి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు చేతుల మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసే బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం బిఎన్ఆర్ లాంటి గొప్ప వీరులు జన్మించిన గడ్డ అని తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి, నీరు కోసం పోరాడిన వీరులెందరో పోరాడారని అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మీ ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రతిరోజు రోడ్లు, ఇంటిగ్రేటెడ్ స్కూల్, కాలేజీలు, నీటి పారుదల ప్రాజెక్టుల కొరకు నిరంతరం కృషి చేస్తున్నాడని గతంలో ఎన్నడు లేని విధంగా కనివీని రీతిలో తుంగతుర్తి అభివృద్ధి చేసేందుకు నా వంతు సహాయం తప్పకుండా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఇంచార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ గత పాలకులు పేదల సంక్షేమం కోసం ఏ పథకం చేయలేదని పేదవారికి నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఈనెల 14న మధ్యాహ్నం 3 గంటలకు జరిగే నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అందరు సమన్వయం చేసుకుంటూ ఎవరు ఊహించని విధంగా విజయవంతం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ బిసిలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలుపుతూ ఈనెల 14న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి 9 మండలాలు, 2 మున్సిపాల్టీలు, 154 గ్రామపంచాయతీల నుండి 70,000 మంది తరలివచ్చి సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు జరుగుతుందని తెలిపారు. కృష్ణ, గోదావరి జలాల గురించి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పిపిటి ద్వారా వివరించిన గత పాలకుల వల్ల తెలంగాణ ప్రజలకు అర్థమయ్యేలా వివరించారని అన్నారు. ఆనకట్టలు అనగానే కాటన్ దొర, కెఎల్ ఆర్ పేర్లు గుర్తు వచ్చినట్టు పెట్టినట్టు ఎత్తిపోతల పథకాలు అనగానే రాబోయే రోజుల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేరు గుర్తు ఉండేలా నిర్మిస్తున్నారని అన్నారు. ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ నాడు దేశ రక్షకుడిగా తెలంగాణ సంరక్షకుడిగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నిరంతరం పని చేస్తున్నాడని ఈ ప్రాంత కన్న బిడ్డగా పేదవారు ఆకలితో ఇబ్బంది పడుతున్నారని సన్నబియ్యం పంపిణీ హుజూర్‌నగర్ నుండి రేషన్ కార్డుల తిరుమలగిరి నుండి ప్రారంభిస్తున్నందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఫైనాన్స్ కార్పోరేషన్ మెంబర్ సంకేపల్లి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీనల్గొండ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ, సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాద్, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ, ఆర్డిఓ, అదనపు కలెక్టర్, మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మెన్లు, పిఏసిఎస్ చైర్మెన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పై ప్రత్యేక దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

అవసరమైతే భవిష్యత్తును నాశనం చేసే గంజాయిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో లో చదివే పిల్లలకు డ్రగ్స్ పై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించాలన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారుల ద్వారా గంజాయి పై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంక్ష్ యాదవ్ మాట్లడుతూ సంబంధిత అధికారులు అందరూ కార్యచరణ ప్రణాళికలు రూపొందించుకో వాలన్నారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీస్ శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌ల వద్ద గట్టి నిఘా ఉంచామని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశా లల్లో, గంజాయి, మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై యువతకు అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమాచారం అందించడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం అన్నారు. కార్యక్రమంలో భువనగిరి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, ఎక్సైజ్ సూపర్నెంట్ విష్ణుమూర్తి, జిల్లా అటవీశాఖ అధికారి పద్మజ, జిల్లా అధికారి మనో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు

## దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు, 12,200 నగదు స్వాధీనం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. వింజమూరు గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు, చింతపల్లి ఎస్ఐ తన సిబ్బందితో రైడ్ చేయగా ఐదుగురు వ్యక్తులు పట్టుబడి చేసినారు. వారి వద్ద నుండి నాలుగు మోటార్ సైకిల్, నాలుగు సెల్ ఫోన్లు, 12200 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మాల్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం వీటీ నగర్ మాల్ వీఓ 1,2,3 సంఘ బంధంల సమావేశంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు భాగంగా సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సెర్ఫ్‌కి సంబంధించిన అన్ని పథకాలపై, ప్రభుత్వం ప్రవేశపెట్టిన అని పథకాల పై, అవగాహన కల్పించారు. సాధించిన ప్రగతిని తెలియజేశారు. ముఖ్యంగా విఎల్ఆర్, బ్యాంక్ లోన్, శ్రీనిధి, ఎన్‌పిఏ అప్పులు చెల్లించాలని, కిషోరబాలికల స్వయం సంఘాలు, వృద్ధమహిళల సంఘాలు, ధివ్యాంగుల సంఘాలు ఏర్పాటు గురించి పంచ సూత్రాలు పాటించి క్రమం తప్పకుండా మీటింగ్ ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఈ సమావేశాలో తెలియజేశారు. సమావేశానికి వివోఓబిలు, ఈసి మెంబర్స్, వీఓఏలు, సిసి తదితరులు పాల్గొన్నారు.

# సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తల్లి పేరుతో స్థాపించిన సుశీలమ్మ ఫౌండేషన్ ఎంతోమంది నిరుపేదలకు ఆపన్న హస్తంల సేవలందిస్తోంది. అందులో భాగంగా రేపు ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కంటి చూపు లేమితో బాధపడుతున్న ప్రజలు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా మండల ప్రజలకు సూచించారు.

# కల్వకుంట్ల గ్రామం నుంచి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తరలించవద్దు

## – డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి




మునుగోడు, మేజర్‌న్యూస్ : కల్వకుంట్ల గ్రామం నుంచి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తరలించవద్దనీ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం చండూరు ఆర్డీవో వి.శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ గతంలో కల్వకుంట్ల గ్రామ శివారులో శంకుస్థాపన చేసినటువంటి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఇప్పుడు మళ్లీ వేరే ప్రాంతానికి మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. హంగు ఆర్భాటాలతో రాత్రికి రాత్రే రైతుల పంటలను మొత్తం చెడగొట్టి పంటకు సరియన నష్ట పరిహారం కూడా ఇవ్వకుండా భూములు గుంజుకున్నటువంటి విధానం ఎవరు మర్చిపోలేదన్నారు. గ్రామ ప్రజలు మా భూములు పోయిన పర్వాలేదు గ్రామం అభివృద్ధి చెందడానికి అవకాశం వచ్చిందని భావించి అందరు కూడా ఇంటిగ్రేటెడ్ స్కూలు ప్రారంభానికి మద్దతు తెలియజేసారన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు తమ స్వార్థాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నారనీ విమర్శించారు. కల్వకుంట్ల గ్రామం నుంచి చండూరు గట్టుపల్ మండలాలకు సౌకర్యంగా ఉందని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే భవిష్యత్తులో మూడు మండలాల ప్రజలు అభివృద్ధి అవుతారని తెలిపారు. రానున్న కాలంలో తమ సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొడ్డుపల్లి నరేష్, మండల కమిటీ సభ్యులు ఖమ్మంపాటి రవి, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలి

## బీసీ, ఎస్సీ, ఎస్టి, జేఏసీ జిల్లా నాయకులు లింగయన్




మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలనీ కోరుతూ శుక్రవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ,జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టి, జేఏసీ జిల్లా నాయకులు లింగయన్ ఆధ్వర్యంలో శుక్రవారం మునుగోడు మండల ఇంచార్జి తాహసిల్దార్ నేలపట్ల నరేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 26 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. వీరిలో 90% విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాలలకు దూరంగా నివాసం ఉంటున్నరాని, ప్రతి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న ప్రతి 30 మందికి ఒక బస్సు ఏర్పాటు చేసి స్కూలుకు తీసుకెళ్లాల్సిందిగా వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల జేఏసీ నాయకులు బుడిగపాక లింగస్వామి మహారాజ్, కురుపాటి లక్ష్మయ్య, చండూర్ మండల నాయకులు శ్రీశైలం వెంకటేష్, మునుగోడు మండలం నాయకులు కరుణాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ వార్డులను పర్యటించిన కమిషనర్ రాజలింగం

*భువనగిరి జిల్లా బ్యూరో*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు 40వ రోజు అయినందున భువనగిరి పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం వివిధ వార్డులలో పర్యటించి ఈ క్రింద తెలిపిన వివిధ పనులను చేపట్టడం జరిగింది అని అన్నారు. వార్డు వార్డులో అనగా వార్డు నెం. 18, 23, 29, 32, 34, 35 లలో యందు తడి చెప్తా అనగానేమి పొడి చెత్త అనగానేమి వివరముగా ప్రతి గృహిణికి వివరించి మరియు పారిశుధ్య వాహనానికి ఏ విధంగా అందించాలో వారికి వివరంగా వివరించడం జరిగింది అని,ప్రతిరోజు క్రమం తప్పకుండా దోమల నివారణకై ఇట్టి వార్డులలో స్ప్రే చేయించడం, నిల్వ ఉన్న నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుంది అని, రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, చెత్తాచెదారమును శుభ్రం చేయడం జరుగుతుంది అని, దోమల నివారణకై నిల్వ ఉన్న నీటి పాత్రలను, నీటి గోళాలను, టైర్లు ట్యూబులు, ఇతర పరిసరాలలో ఉన్నటువంటి నీటిని శుభ్రం చేయడం జరిగింది అని తెలిపారు. కమర్షియల్ అసెస్మెంట్ కలిగి యుండి ట్రేడ్ లైసెన్స్ లేని వాటిని గుర్తించి అటు గుర్తించిన వాటికి వెంటనే జరుగుతున్నది. అదేవిధంగా భువన్ సర్వే కార్యక్రమంలో భాగంగా అండర్ అస్సెస్డ్ వాటిని గుర్తించి వాటి యొక్క కొలతలు తీసుకుని భువన్ సాటిలైట్ యాప్ ద్వారా ఆన్లైన్ చేయొచ్చు పన్నులు విధించడం జరుగుతుంది అని అన్నారు. అదేవిధంగా 14వ వార్డ్ యందు పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించి వారికి మందులు అందజేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్స్, శానిటరి ఇన్స్‌పెక్టర్, వార్డు అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదలకు వరం

## – తంగళ్ళపల్లి రవికుమార్

*భువనగిరి జిల్లా బ్యూరో*



భువనగిరి మున్సిపల్ పరిధిలోని 35వ వార్డు ఆర్.బి. నగర్‌లో లబ్ధిదారులైన, (మాటూరి రేణుక, పిట్టల శ్రావణి) ఇందిరమ్మ ఇండ్ల పూజ కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ డెలిగే ట్ తంగళ్ళపల్లీ రవికుమార్, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదలకు లబ్ధి చేకూరుస్తుందని అదేవిధంగా ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి జాంగిర్, మాటూరి కృష్ణ పిట్టల నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూర శివకుమార్, 35 వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నూతన ఏపీవోగా జయరాజ్

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ నూతన ఏపీవోగా జయరాజు నియమితులైనట్లు ఎంపీడీవో మునయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అంతకుముందు ఆయన డిండి మండలంలో విధులు నిర్వహించినట్లు సమాచారం.

సూర్య



# ప్రతీ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి

## హెచ్ఎండీఏ నిధులతో నిర్మించబోయే సీసీ రోడ్డు అండర్ డ్రైనేజీ పనుల పరిశీలన





బీబీనగర్,మేజర్,న్యూస్ః ప్రతీ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి అన్నారు.శనివారం మండలకేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో స్థానిక నాయకులతో కలిసి హెచ్ఎండీఏ నిధులతో నిర్మించబోయే సీసీ రోడ్డు అండర్ డ్రైనేజీ పనులను పరిశీలించారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అయిన ఒక్కొక్కరికి దశలవారీగా 5లక్షల రూపాయల అందజేస్తుందని అన్నారు.పేదల సొంతింటి కల నెరవేర్చేందుకే ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తుందని అన్నారు.అదేవిధంగా బీబీనగర్ పట్టణానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సహకారంతో 3కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యియని పట్టణకేంద్రంలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు,అండర్‌డ్రైనేజీ పనులను వివిధ వార్డులల్లో తిరిగి పరిశీలించి త్వరలో పనులను ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మాజీ ఉప సర్పంచ్ దస్తగిరి,నాయకులు టంటం జహంగీర్,మాజీ వార్డు సభ్యులు బెండె ప్రవీన్,సామల వేణు, టంటం రఘు,గోరుకంటి నరేష్,మహేష్,రొడ్డ శ్రీనివాస్,మంగ లతలింగేష్, దాతర రవి,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షుడు ఎండి మోయిన్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పలాంచి శ్రీకాంత్,నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్,కాసుల రఘునందన్ గౌడ్,తుమ్మల నర్సింహారెడ్డి,పిట్టల శ్రీనివాస్,లోకదాసు ఉప్పలయ్య,పంజాల సదానంద్ గౌడ్,పంజాల వేణు గౌడ్,పొట్ట సత్యనారాయణ,పొట్ట వెంకటేష్,పొట్ట కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతో విద్యార్థులు ముందుకు వెళ్లాలి

## - బిజెపి జిల్లా నాయకులు గోపిడి అనిల్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : క్రమశిక్షణతో కూడిన విద్యతో విద్యార్థులు ముందుకు వెళ్లి తమ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని బిజెపి జిల్లా నాయకులు గోపిడి అనిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం చింతపల్లి మం డల పరిధిలోని పీకే. మల్లేపల్లి గ్రామం లో ప్రాథమిక పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు టై, బ్యాడ్జి, బెల్ట్, ఐడి కార్డ్, షూలను వారి సొంత ఖర్చులతో విద్యార్థులకు అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తరగతి గదినుండే విద్యార్థి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవడం జరుగుతుం దన్నారు. మీ తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విధంగా వారిని గౌరవిస్తూ సమాజంలో ముం దుకు వెళ్లాలన్నారు. బాల్య దశ నుండే ఉత్తమ విద్యాబుద్ధులు నేర్చుకుని పై చదువులలో రాణించాలన్నారు. విద్యతోపాటు ఆటపాటలు, క్రమశిక్షణ, సంఘ సేవ కార్యక్రమాల్లో కూడా భవిష్యత్తులో పాలుపంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. మునుముందు మన గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి తాను మరిన్ని సహాయ సహకారాలు అందిస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎన్, గణేష్, ఆర్.లక్ష్మి, ఎం. సుజాత పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం పై హర్షం

## సిఎం, మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ఫ్లెక్సీకి పాలాభిషేకం

కోదాడ, మేజర్‌న్యూస్ : విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం మంత్రివర్గం తీర్మానం చేసి ఆర్డినెన్స్ తీసుకు రావడానికి నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంఘం నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు శుక్రవారం పెరిక సంఘ, భవనంలో జరిగిన కార్యక్రమంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ సభలో, జోడో యాత్రలో నాయకుడు రాహుల్ గాంధీ జనాభా ప్రకా రం రిజర్వేషన్లు పెంచాలని చేసిన డిమాండ్ ప్రకారం తొలి సారిగా తెలంగాణలో అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బీసీల సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. బలహీన వర్గాలు బలో పేతం అయ్యేందుకు ఈ బిల్లు ఎంతో దోహదపడు తుం దన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా నిలవాలన్నా రు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాషాబోయిన భాస్కర్, యాదవ సంఘం నియోజకవర్గ అధ్య క్షులు ఈదుల కృష్ణయ్య, బీసీ సంఘం నాయకులు కందుల కోటేశ్వరరావు, శివ, రామినేని శ్రీనివాసరావు, చింతలపాటి శ్రీనివాసరావు, పుల్లూరి అచ్చయ్య, బడేటి వెంకటేశ్వర్లు, మూసి శ్రీనివాస్, నక్క చంద్రం, బుడిగం నరేష్, చిలక రమేష్, పిట్టల లక్ష్మయ్య, మూసి మట్టయ్య, వీరబాబు, రామయ్య, సైదిబాబు, సైదయ్య, అమరగాని కృష్ణ పాల్గొన్నారు.



# సిసి కెమెరాలు ఏర్పాటు

## ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్





చింతపల్లి, మేజర్‌న్యూస్ : వెంకటపేట గ్రామంలో ఎనిమిది సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. జూక సోలార్ సహకారంతో కమ్యూనిటీ పోలీస్ సింగ్‌లో భాగంగా వెంకటంపేట గ్రామంలో నేరాల నియంత్రణ కొరకు 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కెమెరాలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, జూక సోలార్ సభ్యులు, చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. బీసీలకు 42 శాతం వాటాను కేటాయిస్తూ క్యాబినెట్ సమావేశంలో ప్రత్యేకంగా నిర్ణయం చేసి ఆర్డినెన్స్ తీసుకువచ్చేలా కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి, బీసీ మంత్రులు, పిసిసి ఉపాధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శుక్రవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బీసీలను పూర్తిగా విస్మరించాయని అన్నారు. బీసీలకు రానున్న స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ ప్రత్యేక ఆర్డినేషన్ తీసుకువచ్చిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేసేలా ప్రత్యేక కృషి చేస్తున్నారని అన్నారు. ఈ మేరకు ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం చేసి ఈ మేరకు ప్రత్యేక ఆర్డినేషన్ తీసుకువస్తున్నారని అన్నారు. ఇందు కోసం ఆయనకు బీసీల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వాలు కేవలం ఓట్ల కోసం బీసీలను మభ్యపెట్టాయని విమర్శించారు బీసీల కోసం నూటికి నూరు శాతం వారి సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బీసీ మంత్రులు, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తదితరుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగ సత్యనారాయణ, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు, గుండ్లపల్లి భరత్ గౌడ్ ముక్కెర్ల మల్లేష్, యాదవ్ బందారపు భిక్షపతి పాల్గొన్నారు.



# మోత్కూర్ ఎస్ఐగా సతీష్

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా కొంపెల్లి సతీష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ శాఖలో పిఎస్ఐగా పనిచేసిన ఆయన మోత్కూర్ ఎస్ఐగా తొలి పోస్టు పొందారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## డిఆర్డిఓ పిడి వై.శేఖర్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని డిఆర్డిఓ పిడి వై.శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగాలోని పలివెల గ్రామ పంచాయతీలో కళజాత కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు వివిధ బ్యాంకులకు ద్వారా తీసుకున్న మొత్తం కూడా (విఎల్ఆర్) వడ్డీ లేని రుణం ఇస్తుందన్నారు. రుణం తీసుకున్న సభ్యురాలు కోన్ని నెలలు వాయిదాలు చేల్లించిన తరువాత మరణించినచో లోన్ భీమా 2 లక్షల రూపాయలు వరకు వస్తుందన్నారు. అదే మహిళా ప్రమాదవశాత్తు మరణిస్తే లోన్ భీమాతో పాటు ప్రమాద భీమా 10 లక్షల రూపాయలు వరకు నామినికి వస్తుందని తెలిపారు. అదే విధంగా మండలానికి ఒక బస్సు, సోలార్ ప్లాంట్ల, పేట్రోల్ బంక్, మీని గోదాములు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులు మార్కెటింగ్ కోరకు ఇందిరా మహిళా శక్తి బజార్‌లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమలు అన్ని ఉపయోగించుకోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనీ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా ఈ నెల రోజుల లోపు అర్హత ఉండి సంఘాల్లో లేని మహిళలను సంఘాల్లో చేర్పించాలన్నారు. అదే విధంగా 60 సంవత్సరాలు వృద్ధ మహిళాలకు ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగులను గుర్తించి ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయాలనీ పేర్కొన్నారు. కిశోర బాలికలను (15 సంవత్సరాలు నిండి 18 సంవత్సరాల లోపు వాళ్ళను గుర్తించి ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళజాత బృందం ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపియం డి.మైసేశ్వర రావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు పంతంగి రాధ, సిసిలు యస్.శ్రీనివాస్, పి.అంజయ్య, టి.శంకరయ్య, యస్.మల్లేశ్వరి, కళజాత వెముల పుష్ప బృందంపలివెల గ్రామ సంఘాల అధ్యక్షురాలు వరికుప్పల పావని, సుజాన, విఓఏలు భాగ్యలక్ష్మి, సంతోష, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

## మండల వైద్యాధికారి సందీప్



నూతనకల్, మేజర్‌న్యూస్ : జనాభా నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల ఆరోగ్య అధికారి డాక్టర్ సందీప్ అన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అధిక జనాభా వల్ల కలిగే నష్టాలను గురించి అవగాహన కల్పించి మాట్లాడారు.ప్రతి ఒక్కరు ఒక్కరూ లేక ఇద్దరు పిల్లలు కాగానే కుటుంబ నియంత్రణ పాటించాలని సూచించారు. వివాహం జరిగిన జంటలు ఐయుడి కాపర్, టీ నిరోద్ ఇంజ్ అంత్ర వాడాలని తెలియజేశారు.అధిక జనాభా వలన అనేక రకాల ప్రమాదాలు ఎదురైతాయని కావున ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి కుటుంబ నియంత్రణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్, హెచ్.ఎస్ చిన్ని, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూలు విద్యార్థులకు ఉచిత బస్సు ఏర్పాటు చేయాలి



హాలియా, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ స్కూల్స్ విద్యార్థులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసి కమిటీ ఆధ్వర్యంలో అనుముల మండల ఎమ్మార్వోకి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. మన తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 26 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపుగా 22 లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు వీరిలో 60 శాతం మంది విద్యార్థులు తాము చదువుకుంటున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్న వారు కాబట్టి ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని ప్రైవేట్ స్కూల్స్ బస్సులు వచ్చి ఏ విధంగా తీసుకువెళ్తున్నాయో ఆ విధంగా ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి ప్రభుత్వం విద్యార్థులను స్కూలుకు తీసుకువెళ్లాలి. ఇలా చేస్తే దీని ద్వారా వారి సమయం వారి శక్తి వారి ప్రతిభ వృధా కాకుండా ఉంటుంది చదువు పైన మరింత శ్రద్ధ పెడతారు కాబట్టి ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయి ప్రభుత్వ స్కూళ్లు మూతపడకుండా ఎక్కువమంది విద్యార్థులు ప్రభుత్వ స్కూల్లోనే చదువుకునే అవకాశం ఉంటుంది త ద్వారా పేద మధ్య తరగతి విద్యార్థులు ఎక్కువ మంది చదువుకునే అవకాశం విద్యావ్యవస్థ కూడా మెరుగు పడుతుంది. కొంతమేరకు సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లు సరిగ్గా ఏర్పాటు చేసుకునే అవకాశం కలుగుతుంది తప్పకుండా ఈ డిమాండ్ ను నెరవేర్చాలని మీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసి తరఫున డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో డిఎస్పీ సాగర్ నియోజకవర్గ కో ఇంచార్జ్ మామిడి రవి మండల నాయకులు గోవర్ధన్ లక్ష్మణ్ వంశీ రాజు నాగరాజు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి సంతోష్ యాదవ్ ఆర్థిక సాయం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : యువజన నాయకుడు సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ ఆపద సమయంలో ముందుండి తమదైన శైలిలో సహాయం చేస్తూ పలువురి మన్ననలు పొందుతున్నాడు. ఇటీవల కాలంలో మరణించిన అజిలాపురం గ్రామానికి చెందిన తన బాల్య స్నేహితుడు మెగావత్ లచ్చిరాం నాయక్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, 50 కేజీల బియ్యంతో పాటు 5000 రూపాయలు మృతుని భార్యకు అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రామిడి వెంకట రమణారెడ్డి, అజిలాపురం పుల్లయ్య, మెగావత్ చందు నాయక్, చామకూర ముత్తు, వనపర్తి శంకర్, వల్లంల శ్రీశైలం, ముంద్ర వెంకటేష్, వడపల్లి గణేష్, ఇరగోని శ్రీను, కృష్ణ తదితరులు ఉన్నారు.

# గద్వాల్ పట్టణంలో జరిగే ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## – షేక్ మీర్ యూసుఫ్ అలీ, ఎండి సలీం ఆవాజ్

*భువనగిరి జిల్లా బ్యూరో*



భువనగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో ఈ నెల 13, 14న గద్వాల పట్టణంలో జరిగే ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం విడుదల చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లానాయకులు షేక్ మీర్ యూసుఫ్ అలీ ఎండి సలీంలు మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీల పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, వెనుకబాటుతనం వంటి సమస్యలతో పాటు లౌకిక, ప్రజాస్వామ్య, పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా విశాల ప్రాతిపదికన పనిచేస్తున్న ఏకైక సంఘం ఆవాజ్ అని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్లతో మైనార్టీల ఇండ్లు కూల్చివేస్తున్నారనీ. విద్వేష, విష బీజాలు ప్రజల మదిలో నాటుతూ మరోవైపు రాజ్యాంగంపై దాడి చేస్తూ రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ నేపథ్యంలో మైనార్టీల వాస్తవ జీవితాలను, వారు ఎదుర్కొంటున్న పరిస్థితులను తెలంగాణ ప్రజలకు వివరించి మతోన్మాద శక్తులు సృష్టించిన అపోహలు, అపార్థాలని దూరం చేసి మైనార్టీలపై జరుగుతున్న అసత్య, విద్వేశ ప్రచారాలను ఎండగడుతూ ప్రజలలో చైతన్యం కలిగించి లౌకిక వాదాన్ని, మత సామరస్య విధానాలను ముందుకు తీసుకెళ్లి దేశ ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించ వలసిన బాధ్యతను ఆవాజ్ గుర్తించింది. ఈ విషయాల పై తెలంగాణ మూడవ రాష్ట్ర మహాసభలలో అనేక విషయాలను చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలను నిర్ణయించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.కె.లతీఫ్, షేక్ ముక్తార్ హుస్సేన్, ఇక్బాల్, ఎండి సైఫ్, ఎండి సాజిద్ ,ఎండి నిహాల్, ఎండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలకు అనుమతి వచ్చేసింది, అడ్మిషన్లు పొందవచ్చును



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణం లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ చైతన్య పాఠశాలకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసినట్లు పాఠశాల ఇంచార్జ్ షేక్ యాస్మిన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి అనుమతి పత్రాన్ని మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు గమనించాలని పాఠశాలలో అడ్మిషన్లు పొందవచ్చన్నారు. తమ పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు, అధికారులు తోడ్పాటు అందించాలని కోరారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత

### రూ.7,81,000 విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత అని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా సూర్యాపేట నియోజక వర్గానికి చెందిన వివిధ గ్రామాల 18 మంది లబ్ధిదారులకు రూ.7,81,000 విలువ గల చెక్కులను అందజేసి ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం మా బాధ్యత అన్నారు. ప్రతి అవసరమైన కుటుంబానికి సాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ఆరు నెలల కాలంలో ఇప్పటి వరకు సూర్యాపేట నియోజక వర్గంలో 55 మంది లబ్ధిదారులకు రూ.24,70,500 విలువ గల చెక్కులను అందజేసినట్లు వివరించారు. ఇది ప్రజల సంక్షేమానికి ప్రభుత్వపు నిబద్ధతకు నిదర్శంగా నిలుస్తుందన్నారు. ఈనెల 14న తుంగతుర్తిలో జరగనున్న ముఖ్యమంత్రి సమావేశానికి అందరూ తప్పనిసరిగా హాజరుకావాలంటూ పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాప్రయోజనాలపై ముఖ్యమంత్రి దిశానిర్ధేశం చేయనున్నారని చెప్పారు. అందుకే అందరు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలపై సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో

# మహిళా సంఘాలకు అవగాహన





అడ్డగూడూర్ మేజర్ న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఇందిరా మహిళా శక్తి సంబరాలపై ఏపిఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి సంఘాల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పావలా వడ్డీ రుణాలు గానీ కుట్టు శిక్షణ కేంద్రాలు పాడి పరిశ్రమ గాని వివిధ రకాల స్కీంలను మహిళలకు అందిస్తూ పలు స్కీంలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆటపాటలతో మహిళలను ఉత్తేజపరుస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆటపాటల ద్వారా అవగాహన కల్పిస్తూ పాటల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ కళాజాత నిర్వహించడం జరిగింది. కళాకారులు పాటల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలపై మరియు పాడి పరిశ్రమపై పాడిన పాటలు ప్రజలను మహిళా సంఘాలను తదితరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిసిలు యాదయ్య, ప్రసాద్, తెలంగాణ సాంస్కృతిర సేన కళాకారులు నరేందర్, శంకరయ్య, శంకర్, జాంగీర్, లావణ్య, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్‌కు గ్రామీణ వైద్యుల వినతి



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః గ్రామీణ వైద్యుల సమస్యను పరిష్కరిస్తామని 2014, 2024 కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన హామీని అమలు చేయాలని కోరుతూ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. 2014లో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినట్లయితే గ్రామీణ వైద్యులకు ట్రైనింగ్ పూర్తి చేసి సర్టిఫికెట్లు మంజూరు చేస్తామని ప్రకటించి ప్రభుత్వ ఏర్పడగానే 428 జీవో ద్వారా ట్రైనింగ్ ఇస్తామని జీవో జారీ చేశారు. కానీ 10 సంవత్సరాలుగా గ్రామీణ వైద్యుల సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం జీవోని అమలు చేసి గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పుష్పాల లక్ష్మినర్సయ్య, కోశాధికారి లక్ష్మణ్‌గౌడ్, తుంగతుర్తి జోనల్ ఇన్‌చార్జి రామచంద్రన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చేతివ్రాత సామర్థ్యాలు అభివృద్ధికి తోడ్పడుతాయి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః అభ్యసన సామర్ధ్యాలు చదవడం చేతివ్రాత సామర్ధ్యాలు అభివృద్ధికి తోడ్పడుతాయని ఎంఈవోలు చత్రునాయక్, పుట్లూరు సత్య నారాయణ రెడ్డిలు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆగస్టు 15 వరకు విద్యార్థులకు చదవడంలో,రాయడంలో సామర్ధ్యత కలిగి ఉండాలనే 45 రోజుల కార్యక్రమానికి అనుగుణంగా మొదటి కాంప్లెక్స్ సమావేశం న్విహించారు. నేరేడుచర్ల కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా పెరిగినటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులను సన్మానించడం జరిగింది. విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం,హిందీ చేతివ్రాత కాపీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బట్టు మధు, శ్రీనయ్య,శ్రీధర్,కృష్ణారెడ్డి, హెచ్ఎంలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ఎన్‌సిసి విద్యార్థుల ఎంపిక

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః పట్టణ పరిధిలోని రామాపురంలో గల ఎంజెపిటి బిసి బాలుర గురుకుల పాఠశాలలో ఎన్‌సిసి విద్యార్థుల ఎంపిక ప్రక్రియ శుక్రవారం జరిగింది.31(టీ) ఎన్‌సిసి బెటాలియన్ నల్లగొండ అధికారుల పర్యవేక్షణలో పాఠశాలలో 8వ తరగతి చదవే విద్యార్థులకు దేహాధారుడ్య, వైద్యరాత పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేశారు. ఎన్‌సిసితో విద్యార్థుల్లో క్ర మశిక్షణతో పాటు సామాజిక బాధ్యత అలవడుతుందని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్‌సిసి ప్రతినిధులు, సిటివో గోపాలరావు, ఏటిపి నాగరాజు, డిప్యూటీ వార్డెన్ సోమయ్య పాల్గొన్నారు.



# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృాఎష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృాఎద్ధి కోసం కృాఎషి చేస్తున్నారు.

# జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : జులై22,23 తేదీలలో రాయగిరి లింగ బసవ గార్డెన్లో జరిగే గొర్రెలు, మేకల పెంపకందారుల మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దయ్యాల నర్సింహ,మద్దెపురం రాజు రోరారు. బొమ్మలరామారం జియంపియస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కిరించారు. ఈ కార్యక్రమంలో మండల జియంపియస్ అధ్య క్షులు బుడమ శ్రీశైలం, ఉఫాధ్యక్షుడు మోటె రమేష్, సహాయ కార్యదర్శి గుజ్జ క్రిష్ణ, రాసాల మల్లేష్, మోటె మైసయ్య,మ్యాకల రాజు,డోకూరి కృష్ణ పాల్గొన్నారు.

# వైభవంగా ఆషాడ గోరింటాకు సంబరాలు



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని సాయిబాబా కళ్యాణ మండపం లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా ఆషాడమాస గోరింటాకు సంబరాలను నిర్వహించారు. సంబరాలలో భాగంగా మహిళలు గోరింటాకు ఒకరికి ఒకరు వాయనం ఇచ్చుకున్నారు.కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు గరిణె ఉమా మహేశ్వరీ, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మీ, కోశాధికారి ఆలేటి వెంకటలక్ష్మీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండూరి మాధవి, వర్కింగ్ ప్రెసిడెంట్ తోట కమల, అట్లూరి మంజుల, వంకాయల పద్మావతి, ఓరుగంటి రాజ్యలక్ష్మీ, పేరూరి జ్యోతి, శ్యామల,అనురాధ, మంగమ్మ, ఇందిరా,శోభా,మణి, కలమ్మ పాల్గొన్నారు.

# ఆర్టీసీ కల్పిస్తున్న సదుపాయాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ఆర్టీసీ కల్పిస్తున్న సౌకర్యాలను దివ్యాంగులు సద్వినియోగం చే సుకోవాలని అసిస్టెంట్ డిపో మేనేజర్ నాగశ్రీ కోరారు.శుక్రవారం పట్టణంలోని దివ్యాంగుల బస్‌పాస్ మేళా కార్యక్రమాన్ని పట్టణ దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు ఆకుల రాముతో కలసి ఆమె ప్రారంభించి అర్హులైన దివ్యాంగులకు బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కోదాడ ఆర్టీసీ డిపోలో ప్రత్యేక ప్యాకేజీ టూర్ పేరుతో బస్సులు నడుపుతున్నామని, ఆంధ్రపాంతమైన దాచేపల్లికి హుజూర్‌నగర్,మట్టపల్లి మీదుగా ప్రత్యేక బస్సులు నడపుతున్నామని ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలన్నారు.ఆర్టీసీ అందిస్తున్న సేవలపై ప్రత్యేక కరపత్రాన్ని ముద్రించి ప్రయాణి కులకు ఆమె పంపిణీ చేశారు.కార్యక్రమంలో మన్యం వీరాంజనేయులు, అసోసు శ్రీణు, పల్లెపు రామకృష్ణ, ఆర్టీసీ సిబ్బంది షేక్ అబ్దుల్, మధు పాల్గొన్నారు.




# అధిక జనాభా అనర్ధాలకు మూలం




హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః అధిక జనాభా అనర్ధాలకు మూలమని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌నాయక్ అన్నారు.ప్రపంచ జనాభా దినోత్స వం సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో పిహెచ్‌సి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా వృద్ధి వలన ఆర్ధిక అసమానతలు, నిరుద్యోగం పెరిగి ఆహార కొరత ఏర్పడుతుందన్నారు. కుటుంబ నియంత్రణ అనేది జనాభా నియంత్రణ మాత్రమే కాదని మహిళల ఆరోగ్యంతో పాటు దంపతులు తమ జీవితాల్లో సంతోషంగా, ఆర్ధింగా ఇబ్బందులు ఎదుర్కొకుండా ఆరోగ్యంగా ఉండటానికి అవసరమైన స్వేచ్ఛ ఇస్తుందని, కుటుంబ ఆదాయంపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారులు నూర్జహాన్‌భేగం, నర్సింగ్ అధికారి రత్న మేరీ, సూపర్‌వైజర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి,శ్రీనివాస్,ల్యాబ్ టెక్నిషియన్ రమేష్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డెంగ్యూ మలేరియా జ్వరాలపై విద్యార్థులు అవగాహన



నాగార్జునసాగర్, మేజర్ న్యూస్ ః స్థానిక మహాత్మజ్యోతిరావుపూలే బీసీ గురుకుల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో డెంగ్యూ,మలేరియా నివారణ మాసోత్సవంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. పాఠ శాలలో జ్వరంలో బాధపడుతున్న విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించగా సాధారణ జ్వరంగా నిర్ధారించి మందులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థుల వసతి గృహాల పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాధవిలత, అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ సిబ్బంది లింగయ్య, గంగాబాయి, తిరుమలచారి, బీసీ గురుకుల పాఠశాల వైద్య సిబ్బంది నాగమణి,రజని పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇండ్లను మంజూరు చేయాలి

హుజూర్ నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః కోటి ఆశలతో ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని ఫణిగిరిగుట్ట ఆదర్శ కాలనీ ఇండ్ల సాధన కమిటీ అధ్యక్షులు యల్క సోమయ్యగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఇండ్ల సాధన కమిటీ బృందంతో కలసి ఆయన పట్టణ పరిధిలోని ఫణిగిరి గుట్ట వద్ద నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చాలనే గొప్ప సంకల్పంతో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రామస్వామి గట్టు వద్ద 2160 ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టారని వారి సంకల్పం నెరవేరేందుకు పట్టణంలోని అర్హులైన పేదలను గుర్తించి పారదర్శంగా ఇండ్లను పంపిణీ ఉండాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మందడి విశాల, ఉప్పతల గోవిందు, షేక్ రహీం, నందిపాటి సైదులు, ఎన్.అంజయ్య, షేక్ అక్బర్, చల్లా జయకృష్ణ పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

## – మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పర్యావరక్షణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి మున్సిపల్ సిబ్బంది, రంగస్థల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ కళాబృందంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ నృత్యనాటిక, కళాకారూపాలు పట్టణంలో నిర్వహించారు. కళా ప్రదర్శనలో ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్ధాలు, చెత్తపై అవగాహణ కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించేలా కళాకారులు అద్భుత ప్రదర్శన చేశారు. స్థానిక కళాకారులు దొంతగాని సత్యనారాయణ యమధర్మరాజుగా, జొన్నలగడ్డ గోవిందు చిత్రగుప్తునిగా, పాపిగా భద్రాచలం, యమభటునిగా ములకలపల్లి శ్రీను ప్రదర్శంచిన నాటిక ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. డ్యాన్స్ మాస్టర్ కస్తాల వీరబాబు, మణిదీప్,శ్వేత,బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన కళారూపాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు,వ్యాపారస్తులు ప్లాస్టిక్ వాడకుండా ఉంటే పర్యావరణాన్ని పరిరక్షించినవార మవుతామన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వలన చాలా అనర్ధాలు కలిగే ప్రమాదం ఉందని, మన భవిష్యత్తు తరాలు బాగుండాలంటే ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకుండా నిషేధించాలని విజ్ఞప్తి చేశారు. చెత్తపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కార్యాలయం నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, కార్యాలయ అన్ని విభాగాల అధిపతులు, బాలికల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మర్రిగూడ ఉన్నత పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేపు ఆదివారం నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరం కోసం మర్రిగూడ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌ను ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించారు. ఆదివారం కంటి వైద్య పరీక్షల కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా భోజన సదుపాయం ఉంటుందని శ్రీనివాస్ తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలాకంట రామలింగేశ్వర స్వామి గుడి చైర్మన్ రాపోలు యాదగిరి, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాసా నీలిమ చంద్రశేఖర్, మాది జెడ్పీటిసి యాదయ్య, మాజీ సర్పంచ్ కంచుకంట్ల సంపత్, చిట్యాల రంగారెడ్డి, మాల్ మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్, మాజీ ఎంపీటీసీ అందుగుల ముత్యాలు, మాతంగి నవీన్, నందికొండ లింగారెడ్డి పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట మండలం బాలెంల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. తెలుగు, ఆంగ్ల పాఠాలు చదివించారు. గణితంలో చతుర్విద ప్రక్రియలు, అంకెలు, సంఖ్యలు రాయించారు. సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య



# ఘనంగా మోత్కుపల్లి జన్మదిన వేడుకలు







యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు జన్మదిన వేడుకలు యాదగిరిగుట్టలో ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన స్వామివారికి మొక్కులు చెల్లించుకున్న అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు స్వామివారి ప్రసాదాలు అందజేశారు. అనంతరం కొండ కింద ఏర్పాటు చేసిన ఆయన జన్మదిన వేడుకల కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకతీతంగా అనేకమంది నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పూలమాలలు, శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలోని ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు, వివిధ వ్యాపార వర్గాల వీరు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు అక్కడికి చేరుకొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నరసింహులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మోత్కుపల్లి నరసింహులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన జీవితం పేద ప్రజల కోసమే అంకితం చేశారని అన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం హర్షదాయకమని అన్నారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షీ-టీమ్ అవగాహన సదస్సు

## షీ-టీమ్ ఎస్ఐ మహమ్మద్ గౌస్, గుర్రంపోడ్ ఎస్ఐ పసుపులేటి మధు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం కొప్పోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు షీ టీమ్ ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించింది. మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం నిత్యం బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా నిఘా ఉంటుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 8712670235 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు మాట్లాడుతూ అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని, వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీస్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మి, జాగృతి పోలీస్ కళాబృందం ఇంచార్జ్ ఎస్.కే.హుస్సేన్, చంద్రశేఖర్, మురళి కానిస్టేబుల్ జానీ, సత్యం, సైదులు ప్రధానోపాధ్యాయుడు (ఎం ఈఓ) యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ యువకులు పాల్గొన్నారు.





# శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో, విశేష కుంకుమార్చన సేవ

***భువనగిరి జిల్లా బ్యూరో***



జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణా లతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటే శ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయ లలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రో చ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో, విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# అభయ అరణ్యంలో వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట, రాయగిరిలోని అభయ అరణ్యంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేర ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభయారణ్యంలో ఉన్న పార్కును సందర్శించారు. అక్కడే ఉన్నటువంటి బండరాళ్లపై గీసిన చిత్రాలను పరిశీలించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితర అధికారులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 13,24,771.

# బిజెపి రాష్ట్ర సారథిని కలిసిన కనకాల

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ వాసి బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులైన నారపరాజు రామచంద్రరావు ను రాష్ట్ర నాయకులు కోదాడకు చెందిన కనకాల వెంకటరామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులో కలిసి నూతనంగా అధ్యక్షుడు అయిన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఆయన వెంట సులోచన,చిట్టి బాబు తో పాటు న్యాయవాది మేక వెంకట్రావు తదితరులు ఉన్నారు.

